# ఈ జీవితమే...సఫలమూ!

"శ్రీమతిగారు చీర సింగారించేటప్పటికి ఊరు మాటుమణుగుతుంది! రావు అసలే పంక్చ్యువాలిటీ పాటించేమనిషి! మనం నిక్కి నీల్గి ఆలస్యంగా వెడితే ఖాళీ గిన్నెలు నెత్తిమీద బోర్లించగలదు, రావు భార్య!" అంటూ శ్రీమతిగారి ఆలస్యానికి చిందులు త్రొక్కటం ప్రారంభించాడు శ్రీధర్!

"ఔను పొరుగింటి పుల్లకూర రుచి అని నేనూ చూస్తాగా రావుభార్య చురుకుతనం! అయినా ఈ మొగాళ్ళంతా యెప్పుడూ యింతే!...పరభార్యలు పంచదారతో సమానం!" ఒక్కసారిచిన్న జల్లు చిలకరించి చురచురా చూసుకుంటూ మెట్లుదిగి వెళ్ళిపోయింది శ్రీమతి.

హరి, భగవంతుడా! తెల్లవారిలేచి తను ఎవరిమొహం చూశాడో కాని! ఎంతపని జరిగిందీ! ఈ ఆడవాళ్ళకి అసూయ అరవై పాళ్ళు పెట్టినట్టున్నాడు! కొంపదీసి, మా శ్రీమతిగారుకూడా ఆ అలివేలు మంగమ్మలా కొండదిగి వెళ్ళిపోదుగదా! తీరా అంతపనీ జరిగితే! తనగతేంకావాలి? తనేమన్నా తిరుపతి వెంకటేశ్వరుడు కనకనా! రోజూ ఏడు కొండలూ దిగి, గుంజీలుతీసి లెంపలేసుకుందుకు! అయినా ఈ ఆడవాళ్ళంతా ఎప్పుడూ ఇంతే! వీళ్ళతో ఛస్తే ప్రయాణం పెట్టుకోకూడదు. అప్పుడు తెములమంటే అర్నెల్లకి తయారవుతారు! వీళ్ళతో ప్రయాణం పెట్టుకోవటమంత బుద్ధిపొరపాటు అదీగానీ, ఇంకోటిలేదీ మొగాళ్ళకి! శాస్తి! అయినా ఇలా తను ఎన్నిసార్లు లెంపలు వాయించుకోలేదూ? ఎప్పటికప్పుడే పరగడుపు! పోనీ కాలం అదేమైనా మన అధికారంలో ఉండే వస్తువా?

పోని, ఈ మందగమనల్ని మరిపించి, ఏసినిమాకో పోతే, రాత్రంతా చిటపట చినుకులు ... అనుకుంటూ తలుపులదగ్గర పడికాపులు పడి పడి పడి, తెల్లవారూ తపస్సు చెయ్యాలి! మళ్ళీ అలకతీర్చడానికి అవతారమే ఎత్తాలి! తాతాచార్యులవారి ముద్రలా తలదాల్చాల్సిందే! కానీ, తప్పించుకుందామంటే మాత్రం తప్పుతుందా! నిజానికి తనకిమాత్రం తప్పించుకుందామని ఉందా? కానీ ఆవిడిగార్ని బయలుదేరదీయడమంటేనే తలనొప్పి! అక్కడే వచ్చింది చిక్కంతాను! టాయిలెట్ బాక్సుముందర కూర్చుంటే, తరాలుకూడా గడిచిపోతాయి! ఇంక అలంకరణతో ఆయుస్సు నిండుతుంది!! గట్టిగా గదమాయిస్తే, నీళ్ళకుండ నెత్తిమీదే ఉంటుంది. ఉరుముల వర్షంకురిపిస్తే, మూర్ఛపోయినంత పనిఅయి, ముక్కోటి దేవతలు దిగిరావాల్సి ఉంటుంది! ఇంక వీళ్లుబయటికి బయలుదేరితే, బాడీగార్డ్సు ముందరే అడుగులకి మడుగులొత్తుకుంటూ,—మధ్యలో వారిమీద ఈగవాలితే; చెప్పులేసుకుంటూ... సురక్షితంగా తీసుకొనివెళ్ళి, మళ్ళీ నిరపాయంగా ఇల్లుచేరాల్సిందే!...

అందులోనూ కొందరుంటారు. వారు కాలచక్రంతోపాటే తన జీవితచక్రాన్ని జతచేసుకుంటూ పోతారు! మరికొందరు జీవితాలతరబడి గంటలతో యుద్ధంచేసినా, గమ్యస్థానాన్ని చేరుకోలేకపోతారు! ఈ విభిన్న దృక్పధాలుగల స్త్రీపురుషులిరువురి దాంపత్యంలో ఇంట్లోకీచులాట చూడ్డానికి వినోదంగానే ఉంటుంది. ఈ విషయం శ్రీధర్ దాంపత్యంలో పదహారణాలా ప్రత్యక్షమవుతూనే ఉంటుంది! అందుకని, శ్రీధర్ కి మందగమనకి మేలుకొలుపు పాటలు పాడటం బాగా అలవాటైపోయింది! "ఫస్ట్‌షో" ఆరుగంటలాటకి ఎప్పుడైనా ఏడు గంటలకి ముందరవెడితే ఒట్టు! లేకపోతే, సెప్టెంబర్ ఆఖరి ఆదివారమేమైందీ? "కమల్ టాకీసు"లో బాలసన్యాసమ్మ కెళ్ళాలని బలవంతంచేసింది. కాదనడానికి అధికారమేదీ? అయినా, ఈ ఆడవాళ్ళకి ఇంట్లో పనుండదు గనక, ఏటాకీస్‌లో ఏ ఆటలుంటాయో కంఠోపాఠమే అనుకుని అలవాటుప్రకారం అరగంట ఆలస్యంగా వెళ్ళికూర్చుంటే, అనార్కలీలో అంజలి "ఈజీవితమే సఫలమూ!" పాడుతూంది లేకపోతే, ఈ ఆడవాళ్ళని నమ్మడమేమిటి? కుక్కతోకతో గోదావరీదినటే! వీళ్లున్నారే ఈ మొగాళ్ళని ఉత్తి పిచ్చసన్యాసుల్ని చేసి మరీ వదిలిపెడతారు! ఐదు

వి. రత్నావళి

రూపాయలూ హారతివెలిగించి ఖాళీజేబుతో కొంప చేరుకున్నాడు, మాటినీ నుంచి! "ఈజీవితమే సఫలమూ!" అంటూ తన్ని మరిపించడానికి శ్రీమతిగారు మధురమైన కాఫీ ఇచ్చి కోపమంతా ఇట్టే పోగొట్టేసింది.

వీళ్ళంతా...ఉ...త్తి గారడీ గాళ్లు! కరిపిస్తారు...మరిపిస్తారు కూడాను, అంటూ మర్నాడు ఆఫీసుకి బయలుదేరి వెడుతూంటే త్రోవలో వాల్ పోస్టర్‌లో కమల్ టాకీస్‌లో 27 తే॥ "బాలసన్యాసమ్మ విడుదల" అని దయ్యంలా అక్షరాలు తనమీదికి యుద్ధానికి బయలుదేరే సిపాయీలలా నిలబడ్డాయి! చెంపలు వేసుకుని, చేటంత ముఖంతో క్షమార్పణ కోరుకోక తప్పలేదు!

ఇంక ప్రయాణాలంటే ప్రళయాలే జరగాలి! బ్రహ్మ ముహూర్తంలో ప్రారంభిస్తే, బండికూత కూసి, గార్డ్ విజిల్ వేసి, బండి బయలుదేరేసమయానికి అందులో పడడం గగనమై పోతుంది! బండి తప్పిపోవడం బాగా పరిపాటైపోయిన విషయమే!...

ఆ సూర్యభగవానుణ్ణయినా ఓ గంట ముందు ఉదయించమని ప్రార్థించగలంగానీ, మా శ్రీమతిగారిముందుమాత్రం అలాంటి వేవీ చెల్లవు. తను గడియారానికెప్పుడూ యుద్ధకాలమే! అది ఒకగంట ముందుగానే నడవాలి! తన శ్రీమతిగారికన్నా అదే నయం! చెప్పినట్లు వింటుంది!

ఆఖరికి ఆ ఉపాయం కూడా ఉప్పెనలా కొట్టుకు పోయింది!—తన శ్రీమతిమాత్రం ఏమంత తెలివితక్కువదనీ? తనకంటే ఏడాకులెక్కువగానే చదువుకుంది! తనకన్నా గడియారం గంటముందుకే నడిస్తూందన్న సంగతి పసికట్టేసి—తను బయటకు వెళ్ళగా చూసి, మళ్ళీ గంట ముందుకే వచ్చేట్లు రిపెయిర్ చేసేసింది! ఆ వేళ తత్ఫలితంగా తను కోర్టుకి గంట లేటుగా వెళ్ళాడు! తను శ్రీమతిగారి మనస్తత్వాన్ని రిపెయిర్ చెయ్యాలనుకుంటే, ఆవిడ తన్నే దుకాణంలో గిన్నెల్లా మార్చేస్తూంది! ఇప్పుడు శ్రీమతిగారి కా విషయంలో. చివాట్లుకూడా శృంగారంలో ఒకటై పోయింది!

వ్యక్తుల వ్యతిరేక స్వభావాల్ని వేలుపరచగల తను మనస్తత్వశాస్త్రమంతా మననం చేసి, తర్కించి, బ్రహ్మిని తిమ్మినిచేసి

కోర్టులో కొంపలుముంచే తన గృహిణి ముందు గుంజీలు తీయవల్సినంత పని అవుతూంది!

ఆవేళకూడా మళ్ళీ అలాంటి సమస్యే ఎదురైంది! ఆవేళ "ఆంధ్రప్రదేశ్ అవతరణ గదా" అని రావు వాళ్ళింటికి విందుకు రమ్మన్నాడు. పదింటికల్లా "పంక్చువల్"గా రమ్మనమని మరీ మరీ చెప్పాడు. శ్రీధర్ ఇంట్లో పాతపాట ప్రారంభించాడు. కానీ ఏం ప్రయోజనం? ముందురోజే రావొచ్చి "చూడు మరదలు పిల్లా! రేపు పదింటికల్లా వచ్చెయ్యాలిసుమా!" అని ఆహ్వానించి, మరీ వెళ్లాడు! "మీ తమ్ముడుగారు ఎనిమిదింటికల్లా తయారవమని హెచ్చరించినప్పుడే, అనుకున్నా! పదింటికి ప్రయాణమని!" రావుతో అంది, నాకేసి గోముగా చూస్తూ.

"అప్పటికైనా తయారవగలిగితే ధన్యులమే! అనుకుని ఆవేళ తెల్లవారినదగ్గర నుంచీ హెచ్చరించడం ప్రారంభిస్తే, పది గంటలకల్లా తనమీద పోటీగా పందెం వేసినట్లు "ఏమండీ! ఈ వెల్వెట్ జాకెట్ మీదికి మైసూరు క్రేపు రంగుచీర బాగుంటుందా? లైటుకలర్ కట్టుకోనా?" అని ఒయ్యారమంతా ఒలకబోస్తూ అడుగుతూంది, చిరునవ్వుతో.

నరసింహావతారం ఎత్తడానికి తయారుగా నున్న తన హృదయం శ్రీమతిగారి చిరునవ్వుతో చిత్తయిపోయి, "రంభలా గున్నావ్!" అని గడియారంకేసి మళ్ళించాడు తన దృష్టిని, తొందరగా తెమలమన్నట్లు తెలపడానికి సీరియస్‌గా మొహం పెట్టడానికి ప్రయత్నిస్తూ.

"ఔను! నేనేదడిగినా మీకు హాస్యంగానే ఉంటుంది! మళ్ళీ దూర్చుకుంటూ కూర్చుంటే, ఆలస్యం అవుతుందనిగానీ, లేకపోతే ఇలాంటప్పుడు ఇంత ముదురురంగుచీర లెవ్వరూ కట్టుకోరు! ... అయినా శ్రీవారు అరగంటముందునుంచీ అనవసరంగా హడావిడిపడి అలుగుతారు!...సరిగ్గా పదింటికల్లా తయారవలేకపోతే అనండి!" అంటూ దయచేసింది అక్కడినుంచి. ఇంక ఎక్కువమాట్లాడితే ఇంటిమీద పెంకు లుండవని తనకి తెలుసు! ... అందులోనూ ప్రొద్దున్నే జరిగిన పొరపాటుకే లెంపలేసుకున్నంత పని జరగడం జ్ఞాపకం వచ్చింది! ఇప్పుడు అగ్నిపర్వతం బ్రద్దలవడానికి—ఆలస్యమేం లేదు!—అందులోనూ ఇంట్లో రేగిన గాలిదుమారచిహ్నంగా దుమ్ము కొట్టిన ముఖకవళికలు అక్కడ నలుగురిలో నామోష్యం చెయ్యగలవని భయమేసి... వెంటనే టేబిల్ మీదవున్న పత్రిక చదవడం ప్రారంభించాడు. కానైతే దాన్ని ప్రొద్దునే శిరస్సుదగ్గరనుంచి...చిత్తగించవలెను దాకా చదివి పారేసినదేఅయినా, ఈ అపాయపరిస్థితుల్లో అది అమోఘంగా అదునుకొచ్చింది! అది చదివేసిన పేపరవడంచేత కాలం గడపడానికి చదవలేక పేజీలు తిరగేస్తూన్న అతనికి ఒక అమోఘమైన ఆలోచన బుఱ్ఱలో మెఱుపులా మెరిసింది. దానితో కొంత హడావిడిచేసి, అప్పటివఱకు తయారుకాకుండా అలంకారంలోనే నిమగ్నమైవున్న శ్రీమతిగారికి గడియారం తిప్పేసి పదిగంటలూ చూపించి, నిలుచున్న మనిషిని నిలుచున్నట్లు బయలుదేరదీయాలని లేచి. గబగబ "టాంగా" పిలిపించి తయారుగా పెట్టించి అంతఃపురంలోకి వెళ్ళేప్పటికి, శ్రీమతిగారు చిత్రకాలలో సిల్కుచీర కట్టుకుని, శృంగారంగా ప్రియునికోసరం నిరీక్షిస్తూన్న రవివర్మబొమ్మలా — కూర్చుని, ఎన్ని నిముషాలనుంచో నిరీక్షించి, నిరీక్షించి, నిరీక్షించి......నిరుత్సాహపడుతూన్న మొహంపెట్టి కూర్చుంది సోఫాలో, పోగ్గా! ఇంతకీ ఆలస్యమంతా నీదేసుమా అని నిరూపిస్తూను!

"ఈవేళ మా శ్రీమతిగారి శృంగారంలో ...ఏదో లోటు...కనిపిస్తున్నట్లుందే!" అని అంటూ నాలుక కఱచుకున్నాడు. తయారుగా నున్నందుకు మనస్సులో సంతోషిస్తున్నా.

"చివాట్లు లేవనా?"—అన్నట్లు మొహం చిట్లించుకొని, చుర చురా చూసింది, కళ్ళల్లోకి అప్పుడే అలగకుండా మృదు మధు రక రపల్లవాలని పట్టుకుని లేవదీసి టాంగా ఎక్కించి స్థిమితపడ్డాడు. బయలుదేరింది మొత్తానికి టాంగా.

ఈ హైదరాబాదులో బస్సుల నిరీక్షణలోవున్న బాధ అనుభవంతుడికే తెలియాలి! అందులోను బస్సుస్టాండు కుమ్మంలో ఉంటుందా ఏమన్నానా? అరమైలు నడవాలి! అంతదూరం తన సుకుమారమైన శ్రీమతిగారు నడవగలదా! వేసుకున్న పౌడరంతా కరిగిపోయి, ముఖమంతా కందిపోయి, తోటకూరకాడలా వేళ్ళాడిపోకుండా "టాంగా" కట్టించాడు తను.

తమరిద్దరూ ఎక్కగానే 'టాంగా' వాలా ఒక్కసారి కళ్ళాల్ని కదిలించి, గుఱ్ఱాన్ని గదమాయించి, ఒక్క కొరడా దెబ్బ తగిలించాడు. దాంతో గుఱ్ఱం మరీ మొరాయించి మొండికేసింది. శ్రీధర్‌కి ఛర్రుమంది: "ఏమయ్యా! కొంపదీసి మీగుఱ్ఱం మొండిదికాదుగదా!" అన్నాడు. శ్రీమతిగారి మొహంకేసి చూస్తూ, వెటకారంగా

"కాతుకొద్దీ గుఱ్ఱం బాబా! దాని నడక మనచేతుల్లో ఉంది!" అంటూ ప్రకృతినంతా పగ్గాల్లో బంధించినట్టు గట్టిగా పట్టుకులాగి ఒక్క కొరడా దెబ్బ తగిలించాడు గుఱ్ఱాన్ని గర్వంగా టాంగావాలా.

తప్పాదియ్యా! కాలాన్ని కళ్ళాల్లో కట్టేసుకున్నట్లు కబుర్లు చెబుతున్నాడు గర్వంగా. తనకంటే వాడేనయం! తను తన శ్రీమతిగారి దగ్గరే కాకుండా చివరకి 'టాంగా'వాలా దగ్గర కూడా, "హతోస్మి"


# అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోగ్యకారోగ్యమృత్యువుకు అపన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలోచక్కెర తగ్గించి. అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.)
P. O. Box No. 587, Calcutta

# అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్,(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైదరాబాద్-2.
(దక్కన్)

అనుకోవలసి వచ్చినందుకు తలవంచుకుని, టైంచూసుకున్నాడు. పావు తక్కువ పది అయిపోతూ ఉంది! మహావేగంగా వెళ్ళగలిగితే, పదిన్నరకి చేరుతారు. సరిగ్గా అరగంట లేటు! — అది అలవాట్లో పొరపాటేగా! ......

కానీ వచ్చిన చిక్కు మిటంటే, గత ఆదివారము రావుతో తను 'పంక్చ్యువాలిటీ'ని గురించి పందెం వేసుకున్నాడు. తను ఇండియన్ 'పంక్చ్యువాలిటీ'ని గురించి ఒక లెక్చర్ దంచేశాడు. అతనంతా విని "జోనయ్యా! మన మొగవాళ్ళల్లో 'పంక్చ్యువాలిటీ' మోతాదుగానే ఉంటుంది. కానీ, చూశావూ! మన వెనక్కాలే తగిలించుకునే తంటాలుంటాయే —రామ....రా...మ... ఆ బ్రహ్మదేవుడికైనా ఒద్దురాబాబూ!" అనిపిస్తుంది. - ఇంకా లింకుల్లా వాళ్ళ వెనక్కాలే....పిల్లా ... పీచూ ... పీక్కుతింటూంటే!... ఒద్దురా పెళ్లామూ!... అనిపిస్తుంది," అని అరగంటసేపు అక్కడున్న వాళ్ళందర్నీ నవ్వించి పారేశాడు!- కానీ తను ఒప్పుకోడుగా! "మీదంతా ఉత్త మెతకమేళం! రౌతుకొద్దీ గుఱ్ఱమని! అదంతా మన ట్రైనింగులో ఉంది! మా శ్రీమతిగారు నేను అనుకున్న టైముకన్నా ఒక్క... రెండు .... మూడు నిముషాలు రవంత ఆలస్యమైతేచాలు,—ఆ వేళల్లా అలిగి కూర్చుంటుంది"

ఆ మాట కడ్డంవచ్చి, "అరే మా మరదలు మాణిక్యం సంగతేం చెబుతావు! చదువుకున్న పిల్లకాబట్టి గంటల మీద నడుస్తుంది గాబట్టి సరిపోయింది! లేకపోతేనా ?...కొరడాతో కొట్టి కాలాన్ని కదపాల్సి వచ్చేది!" అన్నాడు హాస్యంగా నవ్వుతూ.

అలాంటప్పుడు తను ఆలస్యంగా వెడితే రావు ఏమనుకుంటాడు ? మా వదినగారిచేత ఆరిపోయిన చద్దన్నం పెట్టించి, మా సుకుమార శ్రీమతిగారి...ఆ ఉన్నమతి కాస్తా కూడా లేకుండా చేసెయ్యగలరని భయమేసి, ఒక్కసారి ఆవిడగార్ని ఆనందంగా చూసుకొని మురిసిపోయాడు శ్రీధర్ !...

శ్రీమతి గారు గుఱ్ఱంపడకని గమనించడం, బండివాణ్ణి బెదిరించడం, కుంటి గుఱ్ఱాన్ని కూకలెయ్యడం !—రావుతో ఆలస్యానికి అక్షింతలు వేయించుకోవడం,-అన్ని బాధ్యతలు - తనవేంగానట్లు నిశ్చింతగా!...హృదయం మీద దెబ్బకొట్టి, నీవేనన్నట్లు చూస్తూ కూర్చుంది

అయితే, తన ఈ కోపమంతా ఎవరిమీద చూపిస్తున్నట్లు ? గుఱ్ఱంమీదా ? బండివాడిమీదా ? భార్యమీదా ?...

తన హెచ్చరిక అందుకుని బండివాడు, కొరడా క్రింద పెట్టి, కళ్ళాల్ని కదలించి గుఱ్ఱాన్ని గదమాయించాడు! అప్పటికే ఆలస్యానికి తన ఆగ్రహం అవధులు దాటుతూంది !

ఆ సమయంలో తనేం చేస్తున్నాడో తనకే తెలియని స్థితిలో కొచ్చాడు! "ముద్దుముద్దుగా కళ్ళెంతో కదిలిస్తే కదులుతుందా! తగలనీ వాలుగు! పట్టలేని అహంకారంతో అన్నాడు తను! బండివాడికామాటలు ఎలా తగిలాయో కానీ! "బాబా! మనుష్యులైనా, మృగాలైనా హెచ్చరించకపోతే, ఎదురు తిరుగుతారు! దాని, తీరు, స్వభావమే అంత తీయనపుడు, కొరడాతో కొట్టి పులుసులోకి ఎముక లేకుండా...చావగొట్టి చెవులు మూసి...పప్పచేస్తే మాత్రం...ప్రయోజనమేమిటి? మంచిని విషమైనా త్రాగించగలం గానీ పగని పాలుకూడా త్రాగించలేము. బలిమిని పనులు జరుగుతాయా బాబయ్యా! ఒక్కమాటలో సైకాలజీ అంతా కూడా చెప్పేశాడు. ఆ మాటలు తనమీద గారడీలా పని చేశాయి! దాని స్వభావమూ, నడక తీరు అంతేఅయితే, .... కొరడాతో కొట్టి పులుసులోకి ఎముక లేకుండా పప్పచేస్తే మాత్రం ప్రయోజనమేమిటి ?

ఈ ఒక్కమాట ఒక గొప్ప మహానదికి ఒక చిన్న ఆనకట్ట చేసినంతపని చేసింది! తన హృదయం ఆలోచిస్తూన్నా చూపులు శ్రీమతిగారిమీదే ఉన్నాయి. ఆవిడ కాంతివంతమైన కళ్ళల్లోంచి అరుణ కిరణాలు ఒక్కసారి మెరిశాయి! ఆవిడ సుందరవదనారవిందం. అరమోడ్పు అరవింద దళాయతాక్షులు...భావి భారత పౌరుని ప్రసాదించగల చిహ్నాలు చిందేటి టిష్యూ చీరచాటు సిరులు...ఒక్కసారి తన హృదయమంతా పొంగింది. కానీ మళ్ళీ టైము చూసుకుంటూంటే భయమేసి కోపాన్ని రూపొందించుకుని గడియారం కళ్ళల్లోకి చూశాడు వేగంగాతిప్పి-ఈలోపుగానే రావు ఇల్లుచేరారు. బండి దిగుతూన్న కొద్దీ, ఆలస్యానికి రావుచేసే హంగామా అంతా జ్ఞాపకమొచ్చింది. అసలేరావు పోలీసువాడు. "ఆలస్యానికి" అరెస్టు అనేస్తే—శ్రీమతిగారు ఏమైపోవాలి? తల్చుకుంటూంటే నెపోలియన్ నెమరు కొచ్చాడు. ఒకసారి నెపోలియన్ బోనాపార్టీ తన ప్రధాన సేనాపతి పార్టీకి పది నిముషాలు ఆలస్యంగా వచ్చినందుకు కబుర్లతోటే కడుపు నింపేశాడుట! ఆలాగే శ్రీమతిగారికి కూడా మూతికాలిన పిల్లిలా బుద్ధిరావాలి! అనుకుంటూ లోపలికిఅడుగు పెట్టేటప్పటికి సరిగ్గా పదిన్నర అయింది.

రేడియో టైము ప్రకారమూను...అరగంటే లేటు...

రావు దంపతుల్ని గౌరవించి లోపలికి తీసికొని వెళ్ళాడు. శ్రీధర్ ముందరే భుజాలు తడువుకుంటూ, "ఈ బండివాడు మమ్మల్ని బలే దగాచేశాడు. ఆ గుఱ్ఱంకూడా — ఉ... త్త... మొండిది! ... లేకపోతే, అరగంట ముందరే. — అంకేవాళ్ళం!" అని ఆయాసపడుతూ క్షమార్పణ చెప్పుకున్నాడు.

"ఈ నిరీక్షణ ఉందే! ఉ... త్త నిర్మోహమాట మైనది సుమా!" అని తెగనవ్వడం ప్రారంభించాడు రావు.—

నవ్వుతూనే ఉన్నాడు.—ఇంకా నవ్వుతూనే, "పద! సెహభాష్...పదవయ్యా బాబూ ! అది ఎంతనిర్మోహమాటమైన వస్తువో.... ఇప్పుడు తెలుస్తుంది.!... తెలుస్తుంది. అడుగు...పో!..వంటింట్లో మీవదిన గార్ని !—అదుగో! చూడు...ఇప్పుడే... మడిగట్టుకొని ఎసట్లో బియ్యం పోస్తూ ఉంది !...ఏంఫర్వాలేదులే! అప్పటివరకు మీవదినగారి ధర్మమా—అని, కడుపుని... చిలక్కొయ్య కేసుకొని...స్నేహానిచూచి వద్దాం!....ఈలోపుగా మీవదినగారు వండి, వడ్డిస్తుంది ... వేడివేడిగా మరిదిగారికి!... అంటూ చెయ్యిపట్టుకొని ఇవతలకి తీసికొని వచ్చాడు. తనకు తెలియకుండానే చెంపలకతుక్కుపోయిన చేతులు పట్టుకుని, "భయంలేదులే నాయనా! బండలా బహద్దూరున్నాగా!" అంటూ భుజం తట్టి ఈలోపుగా శ్రీమతిగారు ఏం కారాలు మిరియాలూ నూరుతూందోనని భయంవేసి చూసుకుంటూ "తెలుసుకున్నాలే నీగుట్టంతా అన్నట్లు ముఖం పెట్టి కొంటెగా నవ్వుతూండగానే, ఇద్దరు మెట్లుదిగి వెళ్ళారు.

కానీ, శకునంచెడి వెళ్ళినపని వెంటనే అవడంచేత వెనక్కి వచ్చేశారు స్నేహా "స్పీచ్" ఆరింటిదాకా లేదని తెలిసి.

శ్రీమతిగారు "అయిందా శాస్తి!.... ఇక్కడ భోజనమూ తయారుకాలేదు; అక్కడ స్నేహానీ చూడలేదు! లేకపోతే ఆడవాళ్ళని అలుసుచేసి తీసికొనివెళ్ళకపోతే? ఏమవుతుందీ? అన్న ముఖంతో ఏకంగా నవ్వుల పువ్వులవర్షం కురిపించేస్తుంది శృంగారంగా తన్ను చూసి! ఆ చూపుతో తన కోపమంతా సర్కస్సు గుఱ్ఱం లాగా కొరడాతో కొట్టినట్టే కొండెక్కిపోయింది!

"ఈ జీవితమే...సఫలమూ!" అనుకుంటూ ఆరింటికి ఆవిడగార్ని వెంటపెట్టుకుని, శృంగారంగా స్నేహాగారి దర్శనంకోసరం దయచేస్తే...ఆయనగారు అప్పుడు అవగాగించారు.

★